

హైదరాబాద్ వార్త

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : మంత్రి తుమ్మల

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త** : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని వెంగళ్‌రావునగర్ డివిజన్‌లో రూ. 3 కోట్ల 80 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కష్టపడుతూ పనిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా సమక్షేమం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయటం జరుగుతుందని అదేవిధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అప్పుల పాలు



వెంగళ్‌రావునగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న తుమ్మల



నగరలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మ్యాన్‌హోల్స్ మూతలు తెరిచి ఉంచిన దృశ్యం

# మృత్యు ద్వారాలు

గ్రేటర్‌లో 25వేల కుపైగా లోతైన మ్యాన్‌హోల్స్ ఉనాయి. అయితే వీటి నిర్వహణ, పర్యవేక్షణ వ్యవహారంలో జిహెచ్‌ఎంసి సిబ్బంది డొల్లతనం బయటపడుతోంది. మ్యాన్‌హోల్స్ పలువురిని మింగేసిన సందర్భాలు అనేకం గతంలో ఉన్నా కిందిస్థాయి సిబ్బందిలో అప్రమత్తత కరువవుతోందని స్థానికులు మండిపడుతున్నారు. తాజాగా పాతబస్తీలో ఓ చిన్నారి తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో ప్రమాదవశాత్తూ పడిపోవడంతో నగరంలో చర్చనీయాంసమైంది.

### ప్రాణాంతకంగా మారుతున్న

- వర్షాల సీజన్‌లో మూతలు తీస్తున్న సిబ్బంది
- ప్రాణాలమీదకు వస్తున్నా అప్రమత్తత శూన్యం
- పాతబస్తీతో మ్యాన్‌హోల్‌లో పడ్డ చిన్నారి
- స్థానికులు సహకారంలో తల్లి వెంటనే స్పందించడంతో తప్పిన ప్రమాదం
- గతంలోనూ ఎంతోమంది బలి
- నిర్లక్ష్యంపై స్థానికుల మండిపాటు
- పాతబస్తీ ఘటనపై హైడ్రా సీరియస్
- తక్షణ దర్యాప్తునకు ఆదేశం
- దిద్దుబాటు చర్యలపై నేడు అత్యవసర సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త** : గ్రేటర్‌లో వివిధ శాఖలకు సంబంధించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని సంబంధిత ఉన్నతాధికారులు చెబుతున్నా ఎక్కడో ఒక చోట దుర్ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ముఖ్యంగా నగరంలో మ్యాన్ హోల్స్ మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. ఇవి గతంలో ఎన్నో ప్రాణాలను బలిగొన్నా కొంతమంది అధికారుల్లో చలనం కనిపించటంలేదు. తాజాగా మ్యాన్ హోల్ తెరచి ఉండటంతో..స్కూల్‌కు వెళ్తూ ఓ విద్యార్థిని అందులో పడిపోయింది. ఈ ఘటన హైదరాబాద్ పాతబస్తీలోని యాకుత్‌పురాలో చోటుచేసుకుంది. జీహెచ్‌ఎంసీ సిబ్బంది డ్రైనేజీ మూతను తెరిచి ఉంచడంతో స్కూల్‌కు వెళ్తూ బాలిక డ్రైనేజీలో పడిపోయింది. గమనించిన తల్లి స్థానికుల సహకారంతో వెంటనే అక్కడకు పరిగెత్తుకుంటూ వెళ్లి పైకి లాగారు. దీంతో ఆ చిన్నారి ప్రాణాపాయం నుంచి బయటపడింది. స్థానికులు క్షణాల మీద స్పందించటంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకు న్నారు. మ్యాన్‌హోల్స్‌కు సంబంధించి అధికారుల నిరక్ష ్యంల్ల ప్రజల పాలిట శాపంగా మారుతున్నా.. ఉన్నతాధికారులు ఏం చేస్తున్నా రంటూ పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. నిత్యం క్షేత్ర స్థాయి లో జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులు పర్యటిస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**దర్యాప్తు చేస్తున్నాం**

పాతబస్తీలోని యాకుత్‌పురా డివిజన్ మోలాకా చిల్లాలోని మ్యాన్ హోల్‌లో పడిపోయిన చిన్నారి ఘటనపై హైడ్రా తీవ్రంగా పరిగణించింది. ఇందుకు గల కారణాలను తెలుసుకునే పనిలో నిమగ్నమైంది. బాధ్యులు ఎవరనేదానిపై ప్రాథమి కంగా వెంటనే దర్యాప్తు చేసింది. ఈమేరకు బుధవారం మ్యాన్ హోల్ తెరిచినప్పటి నుంచి గురువారం ఉదయం చిన్నారి పడిపోయిన వరకు.. అక్కడి సీసీటీవీ ఫుటేజీను తెప్పించుకుని పరిశీలిస్తోంది. అలాగే స్థానికంగా పని చేస్తున్న హైడ్రా, జలమండలి, జీహెచ్ ఎంసీ విభాగాలతో శుక్రవారం సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసింది. ప్రాథమిక సమాచారం మేరకు.. స్థానిక కార్పొరేటర్ ఆదేశాలమేరకు.. అక్కడ మ్యాన్‌హోల్‌ను తెరచి మట్టి తీసే పనిని హైడ్రా చేపట్టింది. కొన్నేళ్లుగా మట్టి పేరుకుపోవడంతో గట్టిగా మారి తొలగిం చడానికి వీలు లేకుండా పోయింది. జలమండలి జెట్టింగ్ మెషిన్లతో తొలగించాలని నిర్ణయించారు. ఆ వెంటనే జలమండలి జెట్టింగ్ మెషిన్ వచ్చి శుభ్రం చేసే పనిలో నిమగ్నమైంది. వేరే మ్యాన్ హోల్ శుభ్రం చేసే పనిని స్థానిక కార్పొరేటర్ సూచించడంతో హైడ్రా మెట్ సిబ్బంది అక్కడకు వెళ్లారు. జలమండలి సిబ్బంది పని అయిన తర్వాత మ్యాన్‌హోల్ మూత వేయకుండా వెళ్లిపోయినట్టు ప్రాథమిక సమాచారం. బుధవారం సాయంత్రం రెండో షిఫ్టు మెట్ సిబ్బంది గమనించి మూత వేయడానికి ప్రయత్నించగా.. ఇంకా పని కాలేదు..తెరిచే ఉంచాలని స్థానికంగా ఉన్న వాళ్లు అడ్డుకోవడంతో మూత వేయకుండానే వెళ్లిపోయారు. గురువారం ఉదయం పాఠశాల సమయంలో ఓ చిన్నారి అందులో పడిపోవడం.. ఆ చిన్నారిని పాఠశాలకు తీసుకెళ్లే తల్లి చూసి పాపను కాపాడారు. తల్లి అప్రమత్తతతో చిన్నారికి ఎలాంటి ప్రాణా పాయం జరగలేదు. గ్రేటర్‌లో 25వేల కుపైగా..జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా సుమారు 25 వేలకు పైగా లోతైన మ్యాన్‌హోల్స్ ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటిపై ప్రస్తుతం సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నామని వర్షాకాలం అయినందున మ్యాన్‌హోల్స్‌లో పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నావ ంటున్నారు.

మిగతా 3లో

# ఒక్కసారిగా కుండపోత

**నగరంలనదులను తలపించిన ప్రధాన రహదారులు**

**ప్రయాణీకులు, వాహనచోదకులకు తీవ్ర అసౌకర్యం**

**ట్రాఫిక్ చక్రబంధంలో విజయవాడ జాతీయ రహదారి**

**హైదరాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** మరోసారి నగరంలో వర్ష బీభత్సం వణికించేసింది. కుండపోత వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయ మయ్యాయి. గురువారం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో నగరంలో రహదారులను జలమయం చేసింది. ట్రాఫిక్ నిలిచిపోయి, తక్కు వ ఎత్తులోని ప్రాంతాలు నీటమునిగాయి. సాయంత్రం ఆఫీస్ సమయాల్లో వర్షం కురవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ద్విచక్రవాహనదారులు, పాదచారులు వర్షం నుండి తప్పించుకోవడానికి ఫ్లైఓవర్లు, దుకాణాల షేడ్ల కింద తలదాచుకోవాల్సి వచ్చింది. ప్రధాన రోడ్లన్నీ నదులను తలపించాయి.రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. హయత్‌నగర్ ప్రాంతంలో గంటన్నరపాటు కుండపోత వర్షం కురిసింది. వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బొడుప్పల్, రామంతాపూర్, నాచారం, తార్నాక, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట, రసూల్‌పురా, మధురానగర్, బోరబండ, యూసుఫ్‌గూడలో వర్షం పడింది. ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, మెహదీపట్నం, లంగర్‌హౌస్, కార్వాన్, గోల్కొండ, ఖైరతాబాద్, లక్డీకపూరల్, మాదాపూర్, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, వివేకానందనగర్, హిమాయత్‌నగర్, కోఠి, సుల్తాన్‌బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, కాప్రా, నేరేడ్‌మెట్, మల్కాజ్‌గిరి, అల్వాల్, జియాగూడ, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్,

మిగతా 3లో



జలమయమైన హయత్‌నగర్ రోడ్డు

## 'గాంధీ' సూపరింటెండెంట్‌గా డాక్టర్ వాణి

**సికింద్రాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త** : సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా అడిషనల్ డీఎంఈ ప్రొ. డాక్టర్ వాణి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సూపరింటెండెంట్‌గా ఆమే శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా గాంధీ ఆస్ప త్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన డా. రాజకుమారి గాంధీ మెడికల్ కాలేజీ ఫిజియాలజీ ప్రొఫె సర్‌గా బాధ్యతలు బదిలీ అయ్యారు. ఆమే సూపరిం టెండెంట్‌గా నియమితులైనప్పటి నుంచి ఆస్పత్రి వ్యవహా రాలతో పాటు రోగుల నుంచి వచ్చిన ఆరోపణల నేపథ్యం లోనే బదిలీ జరిగినట్లు తెలుస్తోంది.



అడిషనల్ డీఎంఈ ప్రొ.డాక్టర్ వాణి

**రవీంద్రభారతిలో ఎస్పీ బాలు కాంస్యవిగ్రహం**

స్థలపరిశీలన చేస్తున్న సుధాకర్ తదితరులు



## రేసులో నేనూ ఉన్నా..

**'జూబ్లీ' టికెట్ కోసం ఆశల పల్లకి**

**పలు పార్టీల నుంచి తెరపైకి వస్తున్న కొత్త ముఖాలు**

**ముమ్మరంగా ఆశావహుల ప్రయత్నాలు**

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త** : రానున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపెన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల నుంచి ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. 'రేసులో నేను కూడా ఉన్నానంటూ..' రోజుకొక కొత్తముఖం తెరమీదకొస్తుంది.. మాగంటి గోపీ నాథ్ మృతి నేపథ్యంలో అనివార్యమైన ఉపెన్నిక వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీలోనూ చాలా మంది నేతలు ఈ టిక్కెట్‌పై ఆశపెట్టుకున్నారు. ఇన్నా ళ్లు బీఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థి విషయంలో స్పష్టతనివ్వకపోవడంతో చాలా మంది ఆశావాహులు తమతమ ప్రయత్నాలను చేశారు. మాగంటి సోదరుడు వజ్రనాథ్ సైతం రంగంలోకి దిగి తనకు తోచిన కార్యక్రమాలను చేపట్టాడు. దీనికితోడు నియోజకవర్గంలో ఉన్న పలువురు నేతలు సైతం అంతర్గతంగా తమకు తోచిన విధంగా పావులు కదిపారు. అయితే తాజా గా కేటీఆర్ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకు టిక్కెట్ నిర్ణయించినట్లు స్పష్టం చేయడంతో బీఆర్ఎస్‌లో ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయ్యింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో నవీన్‌యాదవ్, సీఎన్ రెడ్డి, భవానీశంకర్ తదితర నేతలు ఇప్పటికే తమకు తోచిన ప్రయ త్నాలు చేస్తున్నారు. కొందరు నేతలు టిక్కెట్ తమకే

మిగతా 3లో



## కాంగ్రెస్ గెలుపే ముఖ్యం

**హైకమాండ్ సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుంది**

**నేను పోటీ చేస్తానన్న ప్రచారం ఊహాగానమే: ఎమ్మెల్యే దానం**

**హైదరాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఉన్నికపై ఇప్పటికే ప్రధాన పార్టీలు అలర్ట్ అయ్యాయి. ఈ మేరకు ముఖ్య నేతలు నియోజకవర్గంపై వరు సగా సమీక్షలు నిర్వహిస్తూ ఎన్నికలకు కేడర్ ను సమాయత్తం చేస్తున్నారు. అదేవిధంగా అభ్య ర్థులు ఎంపికలో మాత్రం సస్పెన్స్ కొనసా గుతోంది. ఈ క్రమంలోనే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ సరైన అభ్యర్థినే ఎంపిక చేస్తుందని ఆశిసు న్నానని అన్నారు. ఇప్పుడున్న తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని అన్నారు. అక్కడి నుంచి పోటీ చేయనున్నట్లు

మిగతా 3లో



# గల్లీ గల్లీ జల్లెడ

**బస్తీ బాటలో టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ తనిఖీలు**

**ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలపై కీలక ఆదేశాలు**



స్థానికులతో మాట్లాడుతున్న సిఎండి ముషారఫ్ ఫరూఖీ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** ఐఏఎస్‌బస్తీ బాటలో తమ దృష్టికి వస్తున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని దక్షి ణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ (టిజిఎస్‌పిడిసిఎల్) సిఎండీ ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం, అంబర్ పెట్, కుషాయి గూడ పరిధిలోని వివిధ బస్తీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్తీల్లోని చిన్న చిన్న గల్లీలు, ఇండ్ల ముందు ప్రమాదకరంగా వున్న లిగి ఓవర్ హెడ్ కండెక్టర్ల స్థానంలో ఎయిర్ బంచ్డ్ కేబుల్‌ను ఏర్పాటు పనులను పరిశీలించారు. పర్యటనలో పలువురు స్థానికులతో మాట్లాడి విద్యుత్ సరఫరా తీరుని అడిగి తెలుసుకున్నారు. పటేల్ నగర్ బస్తీలో పర్యటించే సమయంలో ఒక స్తంభం కింద తుప్పు పట్టి ఉండడాన్ని చూసిన సిఎండీ దానిని వెంటనే సరిచేయాలని ఆదేశించారు. బస్తీ బాట కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది బస్తీలోని ప్రతి గల్లీని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కింది స్థాయిలో ముందు జాగ్రత చర్యలు చేపడితే అంతరాయాలకు గాని, విద్యుత్ ప్రమాదాలు వంటివి నివారించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సిఎండీ తో పాటు, సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) డా. నరసింహులు, చీఫ్ ఇంజినీర్లు కామేష్, ప్రభాకర్, ఎస్ఈ వెంకన్న, ప్రతిమా షోమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, నిర్వాహణ భేష్

**జిహెచ్‌ఎంసికి సుప్రీం కోర్టు రోడ్ సేఫ్టీ కమిటీ కితాబు**



ఫ్లైఓవర్‌ను పరిశీలిస్తున్న జస్టిస్ మనోమర్ సప్రే, కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఛీఫ్ ఇంజనీర్లు భాస్కర్‌రెడ్డి, రత్నాకర్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** నగరం అంతటా రోడ్డు భద్రత, నిర్వహణను మెరుగుపరచడంలో జీహెచ్‌ఎంసీ తీసుకున్న చర్యలు బాగున్నాయని సుప్రీంకోర్టు రోడ్ సేఫ్టీ కమిటీ ఛైర్మన్, మాజీ న్యాయ మూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ప్రశంసించారు. గురువారం, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో కలిసి జూబ్లీ హిల్స్ నుంచి మాదాపూర్ వరకు అనుసంధా నించే జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 45 ఫ్లైఓవర్‌న, కొండాపూర్ -గచ్చిబౌలితో అనుసంధానించే పి. జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్ పైన ప్రమాదాలు జరగకుండా జీహెచ్‌ఎంసీ తీసుకున్న భద్రత చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెచ్చరిక సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు, సిసి కెమెరాలు, వేగాన్ని నియంత్రించడానికి

మిగతా 3లో

## సరూర్‌నగర్ సరస్సులో స్పెషల్ డ్రైవ్

**నిమజ్జనంతో క్షీణించిన పారిశుద్ధ్యం**

**నీటి పరిశుభ్రతపై వేగంగా చర్యలు**



సరూర్‌నగర్ చెరువును పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** సరూర్‌నగర్ సరస్సులో పారిశు ద్ధ్యం నీటి నాణ్యతను మెరుగుపరచాలనీ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం సరూర్‌నగర్ సరస్సు ను కమిషనర్, ఎల్ బి నగర్ జోనల్ కమి షనర్ హే మంత్ కేశవ్ పాటిల్ శానిటేషన్ ఏసి రఘు

మిగతా 3లో

## బిజెపిది దుష్ట రాజకీయం

**రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో ఎమ్మెల్యే కూనంనేని**

**ముషీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** ఏచరిత్ర లేకుండా, అందరి చరిత్రలను హైజాక్ చేస్తున్న బీజేపీది దుష్ట రాజకీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77వ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ట్యాంక్‌బండ్ పైనున్న ముఖ్దూం మోహియుద్దీన్ విగ్రహానికి సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌తో కలసి ఆయన పూల మాలలు వేసి, వారోత్స వాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ముఖ్దూం మోహియుద్దీన్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రెడ్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ అధ్యక్ష తన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దాస్యశృంఖలాలను బద్దలు కొట్టేందుకు మట్టి మనుషులు బంధూకులు పట్టి సాగించిన సాయుధ సమరమైన తెలంగాన రైతాంగ సాయుధ పోరాటానికి బీజేపీ మతం రంగు పులుముతూ చరిత్రను వక్రీకరిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలం నాటికి ఉనికే లేని బీజేపీ తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో

మిగతా 3లో



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభం సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ



పనులను పరిశీలిస్తున్న మేయర్ విజయలక్ష్మి తదితరులు

## ఎన్‌బిటి నగర్‌లో మహిళ భవన్

**త్వరలో సిఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** ఎన్‌బీటీ నగర్‌లోని మహిళ భవన్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను త్వరలోనే సీఎం రేవం త్ రెడ్డి చేతుల మీదుగా

మిగతా 3లో

**అందమే ఆనందం**



బంజారాహిల్స్‌లో ఫ్యాషన్‌లో షో దృశ్యం

## పిహెచ్‌సి సమస్యలు పరిష్కరిస్తా

**ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ఓల్డ్ అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ శ్రీకాంత్ ఎమ్మెల్యేను కలిసి ఆసుపత్రికి సంబంధించిన సమస్యలను వివరించారు. ఇటీవల డిప్యుటేషన్‌లుపై సిబ్బంది ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్ళడంతో ఖాళీలు ఉన్నాయని శ్రీకాంత్ వివరించారు. ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



ట్రాఫిక్ పోలీసులకు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే

## ఆరోగ్య పరిరక్షణ అవసరం

**కంటోన్మెంట్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డిసిపి రాహుల్ హెగ్డే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులకు ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరమన్నారు. కఠినమైన విధుల్లో నిమగ్నమై ఉండడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురౌతాయన్నారు. ప్రతి ఒక్క రూ సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ మధు బాబు తదితరులు పాల్గొన్నారు.



బ్యాటరీవాహనం వద్ద కాకిమాధవరావు, డైరెక్టర్ బీరప్ప తదితరులు

## నిమ్స్‌కి బ్యాటరీ వాహనం విరాళం

**హైదరాబాద్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో రోగుల సౌకర్యం కోసం మరో బ్యాటరీ వాహనాన్ని విరాళంగా అందించారు. తన కుమారుడు కాకి సుధీర్ స్మారకార్థం, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ కాకి మాధవరావు ఈ వాహనాన్ని నిమ్స్‌కి అందించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప గారు కాకి మాధవరావుకి కృతజ్ఞతలు తెలిపారు. రోగుల సేవలో సమాజం నుండి మరిన్ని సహా యాలు అందాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ లక్ష్మీ ్మ భాస్కర్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్ పాల్గొన్నారు.



మెడల్స్ అందజేస్తున్న వంశీకృష్ణ రెడ్డి

## సేమ్స్ ఒలింపియాడ్‌లో టీవీఆర్ విద్యార్థుల ప్రతిభ

**జీడిమెట్ల, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** టీవీఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ నందు లెవెల్ 1, లెవెల్ 2 నిర్వహించిన సేమ్స్ ఒలంపియాడ్ జాతీయ, రాష్ట్ర, జోనల్ స్థాయి పరీక్ష పోటీలలో విద్యార్థులు తమ సత్తా చాటి పాఠశాల కీర్తిని చాటారు. గురువారం విజేతలకు టీవీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టీ. వంశీకృష్ణ రెడ్డి చేతుల మీదుగా 19 మంది విద్యార్థిని విద్యార్థులకు సేమ్స్ ఒలంపియాడ్ టాలెంట్ పరీక్షలలో జాతీయ, రాష్ట్ర స్థాయి విజేతలకు పురస్కార్ అవార్డులతో పాటు పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేసి శాలువాతో చిన్నారులను సత్కరించారు. జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించిన కె.ఒలివ గ్రేసీ (3వ తరగతి) రూ. 10.000 నగదు, రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం సాధించిన దానిష్ ఖాన్‌కు రూ.2.500 నగదు అందజేశారు. మిగిలిన 17 మంది విద్యార్థిని విద్యార్థులు కూడా బహుమతులతో పాటు మెడల్స్, మెమెంటోస్, సర్టిఫికెట్స్ బహుమతి పొందారు.టీవీఆర్ విద్యా సంస్థల చైర్మన్ టీ. కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డిలు విద్యార్థులకు తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం. జయరాజ్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఎక్స్ రే కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు డిఎంఈ డాక్టర్ ఎన్.వాణి, సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్.ఎన్. రాజకుమారిలు

## గాంధీలో ఎక్స్‌రే కేంద్రం

**సికింద్రాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ గాంధీ దవాఖానాకు వచ్చే అత్యవసర రోగుల కోసం నూతన ఎక్స్‌రే యంత్రాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం అదనపు డిఎంఈ డాక్టర్ ఎన్.వాణి, సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్.ఎన్. రాజకుమారిలు ఎక్స్‌రే కేంద్రాన్ని ప్రారంభించారు. టిజిఎంఎస్ఐడిసి ద్వారా కొనుగోలు చేసిన ఆధునిక యంత్రాల ద్వారా తక్కువ సమయం, విద్యుత్ వినియోగంతో పాటు అత్యవసర వేళల్లో వేగంగా ఫలితాలు వస్తాయని వారు తెలిపారు. వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశేఖర్

# ఈసీ నోటీసులపై కాంగ్రెస్ నేతల నిరసన



పోలీసు లైన్ చౌరస్తాలో నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**బేగంపేట సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమకు ఢిల్లీలోనూ, హైదరాబాద్‌లో రెండు ఓటరు కార్డులు ఉన్నాయంటూ ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ గురువారం సాయంత్రం బేగంపేట పోలీసులైన్ చౌరస్తాలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్‌సుధాం మాట్లాడుతూ వివరాల మార్పు ప్రక్రియ పూర్తిగా ఎన్నికల సంఘం అధీనంలోనే ఉంటుందని, కోట నీలిమ తన అడ్రసు మార్పుకోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో వారు విఫలమయ్యారని ఆరోపించారు. అలాంటపుడు ఆమెను ఎలా బాధ్యులను చేస్తారంటూ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రతి పక్ష పార్టీ నాయకులపై ఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న దుర్వినియోగాన్ని వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం సరైన చర్యలు తీసుకునే వరకు ప్రజాస్వామ్య మార్గంలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు త్రికాల మనోజ్‌కుమార్, నసీరుద్దీన్(అడ్డూ), చిరంజీవి, మునీర్‌ఖాన్, పెద్ద సంఖ్యలో మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి ఆందోళన

**కెపిహెచ్‌పి కాలనీ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్.ఎస్.వి శాంతియుత నిరసనలో భాగంగా జేఎన్టీయూ యూనివర్సిటీ మెయిన్ గేటు వద్ద నిరుద్యోగ విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నిరసనకారులను కేపిహెచ్‌పి పోలీసులు అదుపు లోకి తీసుకొని పూచీ కత్తుపై వదిలివేశారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు బిఆర్ఎస్‌వి నాయకులకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవో నెం.29 రద్దు చేయాలని, జీవో నెం 55 ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు. గ్రూప్ 1 పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తిస్థాయి విచారణ జరిపించాలనీ డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్ష ల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి టిజిటిఎస్‌సి చైర్మన్, కమి షన్ అధికారులు వెంటనే రాజీనామా చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయ కులు, యశ్వంత్ కుమార్, అఖిల్, కళ్యాణ్, యమలవలస రాజు, గోలకొండ రాజు, విక్రమ్, శివ, శ్రావణ, దుర్గ అక్షయ, రమణ, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న ఆచార్య ఎన్.గోపి

## 'నిశ్శబ్ద మాధుర్యం' కవితా సంపుటి ఆవిష్కరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ధనవంతుడి కన్నా గ్రంథరచయిత ఎంతో గొప్పవాడని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య ఎన్.గోపి అన్నారు. గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో స్వర్ణోత్సవాలు జరుపుకున్న వంశీసంస్థలు 'వంశీ-సినారె విజ్ఞాన పీఠం' ఆధ్వర్యంలో గుడ్లదోన సాయి చంద్రశేఖర్ రచించిన 'నిశ్శబ్ద మాధుర్యం' కవితా సంపుటి ఆవిష్కరణ సభ ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.రఘు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య ఎన్.గోపి కవితా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకులు డాక్టర్ వంటూరి చిట్టెన్‌రాజు, ప్రముఖ కవి డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ, వంశీ సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామ రాజు, అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానాన్ని సవరించాలి

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ జి.ఓ నంబర్ 99 కారణంగా తీసుకువచ్చిన రోస్టర్ విధానాన్ని సవరించాలని కోరుతూ రాష్ట్ర మాల సంఘాల జెఏసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. జెఏసి చైర్మన్ మాల సంఘాల చైర్మన్ డాక్టర్ మందల బాస్కర్, గ్రేటర్ చైర్మన్ బేర బాలకిషన్‌లు మాట్లాడుతూ ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూపు3లో 26 ఉన్న కులాలకు రోస్టర్ పాయింట్ 22 కేటాయించారన్నారు. ఈ రోస్టర్‌ను 20లోపు రెండు పాయింట్లకు సవరించాలని కోరారు. లేదంటే మాల సమాజానికి చెందిన 40లక్షల మంది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను మంత్రివర్గ ఉప సంఘంతో పాటు సిఎం దృష్టికి తీసుకువెళ్లి జిఓ 99వల్ల కలిగే నష్టాలను పరిష్కరించేలా చర్యలు తీసుకుం టామని వేం నరేందర్‌రెడ్డి హామి ఇచ్చారు.

## పేద రోగులకు అన్నదానం

**గన్‌ఫౌండ్రి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** అసద్, అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం కోసం వచ్చే 800 మంది పేద రోగులకు ఉచితంగా అన్నదానం చేశారు. ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో ట్రస్ట్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యం వహించారు. జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, జాయింట్ కార్యదర్శిఖలీద్ అహ్మద్, యూనియన్ కార్యవర్గసభ్యులు ముఖీమ్ ఖురేషి, క్రీడాకార్యదర్శి బి.శంకర్, అతిక్‌పాషా, ఎం.ఎన్.జె క్యాన్సర్ అధ్యక్షులు బి.శివకుమార్,కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షను కొనసాగించాలి

**బేగంబజార్,సెప్టెంబర్ 11ప్రభాతవార్త:** కోఠి ఇ.ఎన్.టి ఆసుపత్రి టిఎన్‌జిఓ అధ్యక్షులు తూముకుంట రాజు ఆధ్వర్యంలో ఉద్యోగులతో కలిసి పాత పెన్షన్ కొనసాగించాలని ధర్నా చేశారు. ఈకార్యక్రమంలో యూనిట్ కార్యదర్శి బాస్కర్, సహఅధ్యక్షులు శ్రీహరి, డాక్టర్ రత్నకుమారి, ఆఫీసు సూపరిండెంటెంట్ సునీల్, సురేందర్‌రెడ్డి, సి.పి.ఎస్.ఉద్యోగులు పాల్గొన్నారు.



సదస్సు లో కోడిగుడ్డును చూపుతున్న ఉదయ్‌సింగ్ బయాస్

## నవంబరులో పౌల్ట్రీ ఇండియా ప్రదర్శన

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** దక్షిణాసియాలోనే అతి పెద్ద పౌల్ట్రీ ఇండియా ప్రదర్శనను నవంబరు 25 నుంచి హైటెక్స్‌లో నిర్వహిస్తున్నట్లు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. జూబ్లీహిల్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్‌సింగ్ బయాస్ పాల్గొని మాట్లాడుతూ 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోను 'వన్ నేషన్-వన్ ఎక్స్‌పో' అనే అంశంతో 25 నుంచి 28 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 1500ల మందికిపైగా ప్రతినిధుల తోపాటు అంతర్జాతీయ నిపుణులు పాల్గొని, సస్టైనబుల్ ఫీడ్ సొల్యుషన్స్, ఆటోమేషన్, పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్తు ఉద్యోగావకాశాలు తదితర అంశాలపై చర్చిస్తారన్నారు. ప్రస్తుతం భారత్ కోడిగుడ్ల ఉత్పత్తిలో రెండోస్థానంలోని బ్రాయిలర్ ఉత్పత్తిలో నాల్గో స్థానంలో ఉందన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి ఏడాది 8 నుంచి 10 శాతం వృద్ధి చెందుతుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందన్నారు. ఈ ప్రదర్శనలో దాదాపు 50 దేశాల నుంచి 500ల మందికి పైగా ఎగ్జిబిటర్స్, 50వేలకుపైగా సందర్శకులు హాజరవుతారన్నారు. బ్రీడింగ్, హాచరి ఆటోమేషన్, ఫీడ్ మిల్లింగ్, వెటర్నరీ ప్రొడక్ట్స్, హౌసింగ్, సస్టైనబుల్ ప్రాసెస్ తదితర తాజా ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శిస్తామన్నారు.

## ఎల్ఐజీ ఇళ్లు ఇప్పిస్తానని చీటింగ్: నిందితుని అరెస్ట్

**బేగంపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన ఎల్ఐజీ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు ఇప్పిసామంటూ మోసం చేసిన ఐదుగురిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సికింద్రాబాద్ సమీపంలోని రాంగోపాల్‌పేట, నల్లగుట్టకు చెందిన కొత్వాల్ షేక్ అక్బర్ ను బోయిన్‌పల్లి హస్మత్ పేట కు చెందిన అబ్దుల్ నదీమ్ మరికొందరు 2020లో సంప్రదించారు. బలహీన వర్గాల కోసం గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు ఇప్పిస్తామంటూ నమ్మ బలికారు. బాధితుడు కొత్వాల్ షేక్ అక్బర్ తో పాటు సమీర్ అనే వ్యక్తిని బేగంపేట పాటిగడ్డకు చెందిన మహ్మద్ షంషుద్దీన్, అతని ఇద్దరు కుమారులు మోహ్మద్ అల్తమాస్, మెహ్మద్ అల్మాస్‌లకు పరిచయం చేసారు. వారు బేగంపేట పాటిగడ్డ ప్రాంతంలో ఇళ్లు కేటాయించారని నమ్మించారు. బాధితుడు కొత్వాల్ షేక్ అక్బర్‌తో పాటు అతని ద్వారా వచ్చిన సమీర్‌ల నుంచి రూ 3లక్షల చొప్పున వసూలు చేసారు. నాలుగు సంవత్సరాలకు పైగా గడిచిపోయినా ఇళ్లను మాత్రం ఇప్పించకపోవడంతో బాధితులు పలుమార్లు షంషుద్దీన్ ఇంటికి వెళ్లగా కొందరు వారిని బెదిరించారు. దీంతో బాధితుడు కొత్వాల్ షేక్ అక్బర్ బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా మహ్మద్ షంషుద్దీన్,మహ్మద్ అల్తమాస్, మహ్మద్ అల్మాస్, సయ్యద్ అబ్దుల్ నదీమ్, మహ్మద్ ఖదీర్‌లపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కళారూపాలు ప్రోత్సహించడమే లక్ష్యం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ధ్రుపద్ గురుకులం ఫౌండేషన్ లాభాపేక్షలేని సంస్థ, ప్రధానంగా భారతీయ సంస్కృతి, అన్ని కళారూపాలను ధ్రుపద్ ద్వారా ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యమని వ్యవస్థాపకుడు ప్రముఖ సంగీతకారుడు మనీష్‌కుమార్ అన్నారు. ధ్రుపద్ అనేది భారతీయ శాస్త్రీయ సంగీతంలో అత్యంత పురాతన సంప్రదాయ శైలి అని, నేటికీ అసలురూపంలో మనుగడలో ఉందని తెలిపారు. ధ్రుపద్ సంగీత నిర్దిష్ట స్వభావం ఆధ్యాత్మికం, వినోదంతోపాటు శ్రోతల్లో శాంతి, ప్రశాంతత భావాలను ప్రేరేపిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా ప్రఖ్యాత శాస్త్రీయ సంగీతకారులను వర్షోత్సవ్ అనే వార్షిక కార్యక్రమం 2022 ప్రారంభించామని అన్నారు. ఈ సంవత్సరం వరోషత్సవ్-4వ సిరీస్‌గా 13 రాత్రి 6గంటల నుండి మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో వర్షోత్సవ-4 నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ గాయకుడు సంజీవ్, మనీష్‌ల ధ్రుపద్ గాత్రాలతో ప్రారంభమై ప్రపంచ ప్రఖ్యాత పద్మశ్రీ, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత విదుషీ ఆశ్విని భిడే దేశ్‌పాండే స్వరంతో ప్రదర్శన ఇస్తారని చెప్పారు. పండిట్ వినోద్ లీలీ తబల, వినయ్‌మిశ్రా హార్మోనియంతో సంగీత సహకారం అందిస్తారని, అధికసంఖ్యలో సంగీతప్రియులు విచ్చేసి ఆసాంతం ఆస్వాదించి కళ, కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.

## పర్వతారోహకుడు మనీష్‌కు మరింత ప్రోత్సాహం

**ముషీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాత వార్త:** ఇటీవల టాంజాని యాలోని 5,984 అడుగుల ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన హైదరాబాదీ ఏ.మనీష్‌యాదవ్‌ను టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయి బాబా అభినిందించారు. గురువారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ మనీష్‌యాదవ్ భవిష్యత్తులో మరిన్ని సాహసోపేతమైన పర్వతారోహణలు విజయవంతంగా పూర్తిచేసి దేశానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షిం చారు. యువకులకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రోత్సహిస్తే ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహించి తెలుగు జాతి సత్తాను చాటగలరని పేర్కొన్నారు. మనీష్‌యాదవ్ గురించి, ఏపి సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి, మరింత ప్రోత్సాహం అందించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్. ప్రకాష్, శ్రీనివాస్‌గౌడ్, ప్రదీప్‌గౌడ్, కిర ణ్, శ్రీనివాస్‌నాయుడు, శుక్రవేది, యాదగిరి పాల్గొన్నారు.



మనీష్‌యాదవ్‌ను సత్కరిస్తున్న టిడిపి నేతలు సాయిబాబా తదితరులు

## ఘనంగా సిఎస్.రావు శతజయంతి వేడుకలు

**నాంపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** అలనాటి నటుడు, దర్శకుడు చిత్తజల్లు శ్రీనివాసరావు (సిఎస్.రావు) శతజయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. నృత్య గాన లయ ట్రస్ట్-చెన్నై, రోటరీ సంప్రదాయ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమలో ఆయన కుమార్తె దేవికృష్ణ తోపాటు నటినటులు వై.విజయ, రూపాదేవి, సుబ్రహ్మణ్యం, కృష్ణరౌతు, వడ్లమాని జవహర్, సినీ దర్శకుడు పి.సాంబశివరావు, సంగీత దర్శకుడు నరహరి, రచయిత తులసి బాలకృష్ణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



సినిమా జర్నలిస్టు జయదేవ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్‌తో తన తండ్రి సిఎస్.రావు 22 సినిమాలు తీశారని దేవికృష్ణ గుర్తుచేశారు. ఈ సందర్భంగా సిఎస్.రావు జీవితం, సినిమాలకు సంబంధించిన లఘు చిత్రంతోపాటు ఆయన సినిమాల్లోని పాటల మెలోడీని వీడియో రూపంలో ప్రదర్శించారు. చివరిగా సీనియర్ సినిమా జర్నలిస్టు రెంటాల జయదేవ్‌ను ఘనంగా సత్కరించారు. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రమణ దేవరకొండ, జనార్దన్‌రెడ్డి సమన్వయం చేశారు.

## బైక్‌లపై విన్యాసాలు చేసిన యువకుల అరెస్టు

**అత్తాపూర్ సెప్టెంబరు11,ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎసిపి సాయి బాలజీ,సీఐ రాజు హెచ్చరించారు. బైక్‌లపై విన్యాసాలు చేస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించిన యువకులను రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు వివరాల ప్రకారం...అత్తాపూర్ నుండి అరంఘర్ రోడ్డు మార్గంలో కొందరు యువకులు బైక్ల విన్యాసాలు చేస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించడంతో ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు వచ్చాయని వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం జరిగిందని ర్యాష్ డ్రైవింగ్ చేసిన యువకులు అహ్మద్ బిన్ ఫరూఖ్ బవాజీర్,సమద్‌లను అదుపులోకి తీసుకొని వాహనాల స్వాధీనం చేసుకోవడం జరిగిందని చట్టపరమైన చర్యల కోసం అత్తాపూర్ పోలిసు స్టేషన్‌కు అప్పగిస్తామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా తమ వాహనాలను నడపాలని ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్ల తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## రుణ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్ పిలుపునిచ్చారు. గురు వారం స్థానిక ప్రగతి నగర్‌లోని శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి దేవాలయంలో బ్రాహ్మణ ఐక్యవేదిక అధినేత ఏవిఆర్.మూర్తి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అర్హతలను బట్టి లబ్ధిదారులకు రుణాలు మంజూరవుతాయన్నారు. బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి, డిఎసి అధికారి మాధవి, ఆలయ చైర్మన్ చల్లా సుధీర్ రెడ్డి, బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్



ప్రసంగిస్తున్న సాహితీ వేత్త ఆచార్య ఇనాక్

## హరికథకులకు మార్గదర్శి ఆదిభట్ల

**చిక్కడపల్లి సెప్టెంబరు 11 (ప్రభాతవార్త):** ఆదిభట్ల నారాయణ దాసు హరికథ కళా ప్రక్రియకు తొలి వారు కాకున్నా ఆయన ఆ కళా ప్రక్రియను మలచిన తీరు తదుపరి హరికథకు లకు మార్గదర్శనం చేసిందని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సంగీత నాట్య కళా వేదికపై గాన సభ నిర్వాహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన ఆదిభట్ల నారాయణ దాసు యాదిలో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో కళా పోషకులు శ్రీమణి వి వెంకట రావు, బిజెపి నేత వంశీ కృష్ణ పాల్గొన్నారు.



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం, ఎమ్మెల్సీ వాణీదేవి, కార్పొరేటర్ మహేశ్వరి

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

**బేగంపేట సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తమ సొంత నిధులతో కుట్టుమిషన్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. గురువారం మాతాజీనగర్‌లో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కలిసి ఆయన 100 మందికి కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే 2వేమందికి పైగా మిషన్లు అందించామని, ఇక ముందు ఏటా శిక్షణ ఇప్పించి కుట్టు మిషన్లు అందజేస్తామన్నారు. ఖార్డు సంస్థ అధినేతలు సుమన్, మంజులత తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో నేడు 'సంతకం' నాటక ప్రదర్శన

**రవీంద్రభారతి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** రవీంద్రభారతిలో ఈనెల 12వ తేదీ సాయంత్రం సందేశాత్మకమైన 'సంతకం' నాటకం ప్రదర్శించబడుతుందని విశ్రాంత ఐఎస్ అధికారి డా.కె.వి.రమణాచారి తెలిపారు. గోపీ సత్యప్రకాష్-స్నిగ్ధ రచించిన ఈ నాటకం ఎన్.రవీం ద్రరెడ్డి దర్శకత్వంలో రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో అభినయ ఆర్ట్స్, గుంటూరు వారి సమర్పణలో ప్రదర్శితమవుతుందన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్య సాధన కోసం వాటిని ఎదిరించటంతోపాటు తాను బతికే విధానాన్ని బలంగా చిత్రించుకున్న ఓ వ్యక్తి నేపథ్యంతో సంతకం నాటంకం సాగుతుందన్నారు. అధికసంఖ్యలో ప్రేక్షకులు హాజరై ప్రోత్సహించాలని రమణాచారి కోరారు.



వాటర్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తున్నా

**అడ్డగుట్ట,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గురువారం మోండా డివిజన్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లి ఎల్.శంకర్ నగర్, మారేడ్‌పల్లి హిందూ శ్మశాన వాటిక ప్రాంతాల్లో రూ.40.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి.బద్రినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు 7వ వార్డులోని ఐఒబి కాలనీ, రవికాలనీ, బంజారా కాలనీ ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలాన్ని పార్కుగా మార్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.

## కంటోన్మెంట్‌లో మార్టిగేజ్ నిబంధనపై పిటిషన్

**కంటోన్మెంట్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నూతనంగా ప్రవేశపెట్టిన మార్టిగేజ్ విధానాన్ని మార్చాలని కోరుతూ బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిషాంక్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిహెచ్ఎంసీలో 200 చదరపు మీటర్లకు మార్టిగేజ్ చేయాల్సి ఉండగా కంటోన్మెంట్‌లో 111 చదరపు మీటర్లకు నిర్దేశించారని చెప్పారు. దీని వలన సామాన్య, మధ్య తరగతినప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. తన పిటిషన్‌పై స్పందించిన హై కోర్టు వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని కంటోన్మెంట్ బోర్డును ఆదేశం చిందని తెలిపారు.

## హెచ్ఎంటి సొసైటీ ఎన్నికల్లో వివేకానంద ప్యానల్ విజయకేతనం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** హిందుస్థాన్ మిషన్‌టూల్స్(హెచ్ఎంటి)ఎంప్లాయ్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ ప్యానల్ డైరెక్టర్లు ఘన విజయం సాధించారు. డిప్యుటీ రిజిస్ట్రార్ ఎన్నికల అధికారి వి.నాగలింగాచారి అధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఏడు డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా తులసీదాస్, కొప్పుల కళావతి, టి.దివ్యజ్యోతి, టి.వి.సత్యనారాయణ, ఒరుగంటి పండరి, సి.అనంతరాములు, ఎ.శ్రీశైలంలు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఫలితాల అనంతరం గెలుపొందిన ఏడుగురు డైరెక్టర్లతో హెచ్ఎంటిలో భారీర్యాలీతో కార్మికులు విజయోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎంటి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషిచేస్తామని వారు ఈ సందర్భంగా హామీఇచ్చారు.

## రూ.8.48 లక్షల గంజాయి స్వాధీనం

**కంటోన్మెంట్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** గంజాయిని తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.8.48 లక్షల విలువ చేసే 17 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జి.ఆర్.పి.ఎఫ్, రైల్వే పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహిస్తుండగా న్యూ ఢిల్లీకి చెందిన చంద్ర ప్రకాశ్ (22), జమీలా కటోం(19) పరాన్ ఖాన్ అనే ముగ్గురు వ్యక్తులు విజయనగరం నుంచి రైల్‌లో న్యూ ఢిల్లీకి తరలిస్తుండగా అనుమానస్పదంగా వారి వద్ద ఉన్న బ్యాగ్‌లను తనిఖీ చేయగా దాదాపు 15 కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పరాన్‌ఖాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును సికింద్రాబాద్ జి.ఆర్.పి.ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్ గౌడ్, ఆర్.పి.ఎఫ్. ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి, భూపతిరావ్, విజయమ్మ, అనీల్ కుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



గంజాయిని స్వాధీనం చేసుకున్న జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ పోలీసులు

## 13న ఎంబి చర్చిలో యూత్ మేళా

**సైఫాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** యువతను సన్మార్గంలో నడిపించడమే తమ ప్రదాన లక్ష్యమని ఇందుకోసం వంతు సహాయాన్ని గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని స్పెక్ గ్రూప్ సిఇఒ డా.ఎస్.అబ్రహం తెలిపారు. ఈ నెల 13న ఉద్యోగాలు, వ్యాపారాలు, వివాహాల కోసం 'యూత్ మేళా'ను నిర్వహిస్తున్నామని చెప్పారు.

# నర్సింగ్ ఆఫీసర్స్‌కు 5 నెలల వేతన బకాయిలు చెల్లించాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి (టిమ్స్) కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి గత ఐదు నెలల నుంచి చెల్లించవలసిన వేతనాలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసఫ్, ఎం.నర్సింహ్మ డిమాండ్ చేశారు. మహామ్మారి కరోనా సమయంలో టీమ్స్ ఆసుపత్రిలో 160 మంది కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్‌ను నియమించు కోవడం జరిగిందని, కాగా 2022లో ఆ సిబ్బందిని నీలోఫర్, ఉస్మానియా, సరోజినీ, కోఠి మెటర్నిటి ఆసుప్రతులకు డిప్యూటేషన్‌పై టీమ్స్ అధికారులు పంపిచడం జరిగిందని చెప్పారు. గురువారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన నర్సింగ్ ఆఫీసర్ల సమావేశంలో వారు మాట్లా డారు. కాగా గత 5 నెలలుగా వారికి వేతనాలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి వారు విధులను నిర్వహిస్తున్నారని, వారి వేతనాల గురించి సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. తక్షణమే వారికి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కిమ్స్ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్స్ సమస్యలపై ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, డైరెక్టర ఆఫ్ మోడికల్ ఎడ్యుకేషన్‌ను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని, తక్షణమే వారికి వేతనాలు చెల్లించాలని, లేని పక్షంలో ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.డి.యూసఫ్

# మృత్యు ద్వారాలు

(మొదటి పేజీ తరువాయి)

నగరంలో రహదారులు, ఇతర ప్రాంతాల్లో ఉన్న మ్యాన్‌హోల్స్‌ను ఎవరైనా తెరిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. జలమండలి చట్టం 1989 సెక్షన్ 74 ప్రకారం అక్రమంగా మ్యాన్‌హోల్స్ తెరిస్తే క్రిమినల్ కేసులు పెట్టే అధికారం జలమండలికి ఉందని పేర్కొంది. వానలు కురుస్తుండటంతో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, సేఫ్టీ ప్రొటోకాల్ టీమ్ వాహనాలను సిద్ధం చేశామని తెలిపింది. వర్షాకాలంలో ఎప్పటికప్పుడు మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేసేందుకు యంత్రాలను సిద్ధం చేశామని వెల్లడించింది.

## ఒక్కసారిగా కుండపోత

(మొదటి పేజీ తరువాయి)

ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఫిలింనగర్, ఎల్‌బీ నగర్, వనస్థలీపురం, నాగోల్, మల్కాజ్‌గిరి, జవహర్‌నగర్, కాప్రా లో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి వాహన దారులు ఇబ్బందులుపడ్డారు. పలుచోట్ల నీరు నిలువడంతో ఇబ్బంది పడ్డారు. భారీ వర్షం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ జీహెచ్‌ఎంసీ సూచించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని చెప్పింది.

**ట్రాఫిక్ అంతరాయం..**

రోడ్లపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. భాగ్యనగరం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంది. విజయవాడ జాతీయ రహదారి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్‌లో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. మాదాపూర్, హైటెక్‌సిటీ, ఐకియా, బయోడైవర్సిటీ, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్, పంజాగుట్ట, అమీర్‌పేట, బేగంపేట్, హిమాయత్‌నగర్, సికింద్రాబాద్, హబ్సిగూడ, ఉప్పల్, చాదర్‌ఘాట్, మలక్‌పేట తదితర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్ నుంచి జూబ్లీహిల్స్, కొండాపూర్ మార్గంలో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. లక్డీకాపూల్, మాసబ్‌ట్యాంక్‌లో ఇదే పరిస్థితి నెలకొంది.

## రోడ్డు భద్రత, నిర్వహణ భేష్

(మొదటి పేజీ తరువాయి)

రంబుల్ స్ట్రిప్‌లు, చెవ్రాన్ బోర్డులు, కాంక్రీట్ అడ్డంకులు, రాత్రి పూట లైటింగ్ కోసం వీధి లైట్ల ఏర్పాట్లు సహా అనేక భద్రతా చర్యలను ఆయన సమీక్షి ంచారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తీసు కున్న పటిష్ట చర్యలను చైర్మన్ కు కూలంకషంగా వివరిం చారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు జీహెచ్‌ఎంసీ తీసుకున్న భద్రత చర్యల పట్ల జస్టిస్ సప్రే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే మాట్లాడుతూ.. ప్రతి జీవితం విలువైందని నిరక్ష ్యం కారణంగా అమాయకుల ప్రాణాలు కోల్పోకూడదు అని పునరుద్ఘాటించారు. తర్వాత నానక్‌రామ్ గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కార్యాలయాన్ని సందర్శించారు, అక్కడ అధికారులు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పై ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ గురించి పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా వివరించారు. ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్, హైవే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి అధునాతన సాంకేతి కతల ద్వారా నిర్వహించబడే ఓఆర్ఆర్ మీదుగా ప్రతిరోజూ 2.5 లక్షలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా పటిష్ట పర్యవేక్షణ, భద్రత, నిఘా చర్యలతో పాటు, అనుకోకుండా వాహనదారులు ప్రమాదాల బారిన పడినప్పుడు సత్వర స్పందనకు, అత్యవసర వైద్య చికిత్స కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు వివరించారు. ఈకార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సరూర్ నగర్ సరస్సులో స్పెషల్ డ్రైవ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాద్‌లతో కలిసి సందర్శించారు. సరస్సులో గణేష్ విగ్రహల నిమజ్జనం తర్వాత జరుగుతున్న పనులను జిహెచ్‌ఎంసి ఆర్ వి కర్ణన్ పరిశీలించారు. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి, కమిషనర్ సరస్సు, దాని పరిసరాల ప్రస్తుత పరిస్థితిని సమీక్షి ంచారు. పారిశుధ్యాన్ని మెరుగుప రచడం, నీటి నాణ్యతను పెంచడం, సరస్సు పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని కమిషనర్ కర్ణన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఎల్‌బిటి నగర్‌లో మహిళా భవన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభిస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం బంజారాహిల్స్ డివిజన్ లోని ఎన్ బి టీ నగర్ మహిళ భవన్ మరియు మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారు పెండింగ్ పనులు పరిశీలించారు. మహిళ భవన్, ఫంక్షన్ హాల్, రోడ్డు పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు మేయర్ సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకున్నారని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆత్మ గౌరవంతో నిలబడేలా సీఎం రేవంత్ రెడ్డి మహిళా సాధికారతకు అనేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా నిలిచారని అన్నారు. వారి చేతుల మీదుగా ఎన్ బీ టీ నగర్ మహిళ భవన్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం కానుండడం సంతోషకరమన్నారు. అంతకుముందు మేయర్ బంజారాహిల్స్ లోని తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం కింద 17 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే సీఎం సహాయక నిధి నుంచి 4 లబ్ధిదారులకు రూ లక్ష 94 వేలు, సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక లబ్ధిదారుడికి రూ.2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారని వాటన్నింటిని గుర్తించుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి విషయంలో నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లో ఉన్న సమస్యలను ఇప్పటికే గుర్తించటం జరిగిందని వాటి పరిష్కారానికి అవసరయ్యే విధంగా నిధులు కేటాయించి పనులు వేగవంతంగా పూర్తిచేయనున్నామన్నారు. పనిచేసే పార్టీకి ప్రజలు పట్టం కడతారని కాంగ్రెస్‌ను ప్రజలు అన్నివేలల ఆశీర్వదిస్తూ ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, చైర్మన్లు అన్వేశ్‌రెడ్డి, కోత్వాల్ రాయలనాగేశ్వర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ దేవిరెడ్డి నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కాగా, ఏఐసీసీ అగ్ర నేతలను ఎమ్మెల్యే దానం నాగేందర్ కలిసే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. కేబినెట్ విస్తరణలో తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరబోతున్నట్లుగా తెలుస్తోంది. మిగిలిన పదవులను కూడా భర్తీ చేయడానికి కసరత్తు చేస్తున్న వేళ దానం ఢిల్లీకి వెళ్లాలని అనుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఉప ఎన్నికల్లో బిజెపి గెలుపు తథ్యం

**పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతంరావు**

**హైదరాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.గౌతంరావు అన్నారు. వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆపార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గురువారం బర్కత్‌పురలోని బిజెపి నగర కార్యాలయంలో బిజెపి రాష్ట్రకమిటీలో స్థానం పొందిన అగ్రనేతలకు ఆపార్టీ నగరనేతలు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్.గౌతంరావు, రాష్ట్ర కార్యదర్శిగా ఓ.శ్రీనివాస్‌రెడ్డి, ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడుగా జి.ఆనంద్‌గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డిలు నియమితులయిన సందర్భంగా ఆపార్టీ సీనియర్ నాయకులు ఎక్కాల నందు ఆధ్వర్యంలో నేతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు నిత్యం అనేక సమస్యలతో సతమతమవుతున్నా వాటిని పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.వచ్చే జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో 100 కార్పొరేటర్ల



రాష్ట్ర కమిటీ నేతలు డాక్టర్ గౌతంరావు, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్,శిల్పారెడ్డిలను అభినందిస్తున్న బిజెపి సీనియర్ నేత ఎక్కాల నందు

స్థానాలను గెలిపించుకునేలా పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలని పిలుపు నిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోది జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు సి.నందకిషోర్‌యాదవ్, ఎక్కాల కన్నా, ఏడెల్లి అజయ్‌కుమార్, శ్యామ్‌రాజ్, రవీందర్, బల్వీర్, కేసరి నర్సింగరావుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులకు రూ.2.5 కోట్ల నిధులు

**నార్సింగి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని 7.వ.డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, సురేష్‌గౌడ్, కె.పాపయ్యయాదవ్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధానగర్, పద్మశ్రీహిల్స్ కాలనీ, పిఅండ్‌టి బి.బ్లాక్, డాక్టర్ కాలనీలలో భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరామని తెలిపారు. మా వినతిపత్రం చదివిన వెనువెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి రూ.2.5కోట్ల నిధులు మంజూరు చేయించారని వివరించారు. ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందిస్తుండడం వల్లనే ప్రకాశ్‌గౌడ్ వరుసగా 4.సార్లు విజయం సాధిస్తూ వస్తున్నారని వివరించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయం చేస్తూ, సాధారణ సమయంలో ఏ పార్టీ నాయకులు వెళ్లి ప్రజల సమస్యలు విన్నవించినా, వెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి విషయంలో కుల,మత,రాజకీయాలకు అతీతంగా పని చేయాలని, నాయకులు నిత్యం ప్రజల మధ్యనే ఉండాలని మాకు సూచనలు చేస్తుంటారని పేర్కొన్నారు. ప్రకాశ్‌గౌడ్ నాయకత్వంలోనే బండ్లగూడ కార్పొరేషన్ రాజధాని నగరానికి ధీటుగా అభివృద్ధి చెందిందని వివరించారు. ఎమ్మెల్యే వేగంగా మా విన్నపం పట్ల స్పందించిన తీరుపట్ల సంతోషంగా ఉన్నామని, త్వరలోనే అభివృద్ధి పనులు చేయించుకుంటామని నాయకులు స్పష్టం చేశారు.

## సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్**

**నార్సింగి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** మెరుగైన సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర చాలా కీలకమైందని రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం గండిపేట మండల విద్యాధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పడుతున్న శ్రమ అమోఘమైందన్నారు. పాఠశాలల్లో గురువులు నేర్పించిన మంచి లక్షణాలు, నడవడిక, చదువు కారణంగా నేడు సమాజంలోని వివిధ రంగాల్లో రాజకీయ నాయకులుగా, వ్యాపారవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్,ఐపిఎస్‌లుగా రాణిస్తున్నారని తెలిపారు. తరగతిలోకి వచ్చిన ప్రతీ విద్యార్థిని సొంత బిడ్డల్లా భావించి పాఠాలు బోధించి, వారు ఎంత ఎత్తుకు ఎదిగితే అంతగా ఆనందపడే వారు గురువులని తెలిపారు. తల్లిదండ్రుల తరువాత మన ఎదుగుదలను అంతగా ఆస్వాదించేది ఒక్క ఉపాధ్యాయులు మాత్రమేనని వివరించారు. పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవభావం, దేశభక్తి, సమాజంలో రాణించే మెళకువలను విద్యార్థులకు బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఇఓ విజయ్ కుమార్, బండ్లగూడ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ పి.కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శివరాం, శ్రీనివాస్‌రెడ్డి, మాజీద్, రత్నారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిసికెమెరాల నిఘాతో నేరాలకు కళ్లెం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాల నిర్వాహణకు ఉపయోగించిన సిసి కెమెరాలను కాలనీ కూడళ్లలో అమర్చి నిఘాను మరింత ముమ్మరం చేయడంలో తోడ్పాటును అందించే నిర్వాహకుల సూక్ష్మదృష్టి అత్యంత ఉపయోగంతో పాటు ప్రజోపయోగానికి మరింత చేయూత నిస్తుందని బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ కె.సురేశ్‌కుమార్ అన్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిదిలోని ఎంపిఆర్ కన్వెన్షన్ ఫంక్షన్‌హాలులో గణేష్ ఉత్సవాల సందర్భంగా సిసి కెమోల దాతల అభినందన సభను ఉద్దేశించి జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ కె.సురేశ్‌కుమార్ మాట్లాడుతూ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసికెమెరాల నిఘాతో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవడంతో పాటు మండప నిర్వాహకుల సహయ, సహకారాలతో వాటిని వారివారి కాలనీలలో నిఘాకోసం నిరంతరం వినియోగించుకోవడానికి ఉపయోగించడం కొత్తఆలోచనలకు శ్రీకారం చుట్టినట్లైందని అభినందించారు. బాలానగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నరేశ్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ మండపనిర్వాహకులతో ఉత్తమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌తోపాటు సిబ్బంది కృషిని అభినందించారు. ఒక్కో సిసి కెమెరా నేరాల నియంత్రణలో ఎంతోకీలకపాత్ర పోశిస్తుందన్నారు. జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవ నిర్వాహకుల తోడ్పాటుతో నేరాల అదుపుకు మరింత ప్రోత్సాహకంగా 100 సిసి కెమెరాల ఏర్పాటుతోపాటు సైబరాబాద్ పోలీసులు –'పీపుల్‌ఫ్రెండ్లీ 'పోలీసును సమాజానికి, సంఘ ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గణేష్ ఉత్సవ కెమెరాలను ప్రభుత్వ పాఠశాలలవద్ద నిఘాకోసం ఉపయోగించి భవిషత్ తరాలకు చేయూతనిచ్చే ప్రభుత్వ పాఠశాలల నిర్వాహణకు మరింత తోడ్పడుతుందన్నారు. ఈసందర్భంగా జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గణేష్ మండల నిర్వాహకుల నుండి వారివారి సూచనలు, సలహాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎంఎల్ఓ జి.రమేశ్, సబ్‌ఇన్‌స్పెక్టర్లు నాయుడు, ప్రేమ్‌సాగర్, సత్యనారాయణ,సురేశ్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే తలసాని పరామర్శ

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గంజికేదార్ ఎంతో కృషి చేశారని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్ నగర్ డివిజన్‌లోని సుందర్ నగర్ వెల్ఫేర్ కల్చరల్ హాల్‌లో కేదార్ ప్రథమ వర్ధంతిని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కేదార్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, సురేశ్ గౌడ్,ఖలీల్, కొలను భూపాల్‌రెడ్డి, జమీర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



కేదార్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సురేందర్ సింగ్‌కు పరామర్శ . . .**

మైనార్టీ కమీషన్ మాజీ సభ్యుడు సురేందర్ సింగ్‌ను మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. సురేందర్ సింగ్ తండ్రి జీవన్ సింగ్ ఇటీవల మరణించారు. గురువారం బీకే గూడలోని వారి నివాసానికి వెళ్లిపామర్శించి ప్రగాడ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ణాకర్‌రెడ్డి, అశోక్ యాదవ్, పీయూస్ గుప్తా, వేణు గౌడ్, గోపిలాల్ చౌహాన్, బాబా, బుడిగె శ్రీనివాస్‌యాదవ్, ఆకుల రాజు, హరిశ్ సింగ్, కుమార్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సాధన లక్ష్యంగా ఉద్యమించాలి

**- బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**

**హైదరాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** సెప్టెంబరు 17ను తెలంగాణలో బహుజన శ్రామిక ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ రాజ్యాధికారం దినోత్సవంగా జరపాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. గురు వారం బాగ్‌లింగంపల్లి బిఎల్‌పి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన శ్రామిక కమ్యూనిస్టు గెరిల్లా యోధుల బలిదానాలను హిందూ, ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్న బిజెపి విధానాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మత మైనారిటీలు, అగ్రకులపేదలైన బహుజనులు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రపంచ విప్లవాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ఒకటని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. తెలంగాణ బహుజన శ్రామి జాతుల స్వయం సాయుధ ప్రతిఘటన పోరాటాన్ని తెలంగాణలో బహుజన శ్రామిక రాజ్యాధికార సాధన లక్ష ్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.

## రేసులో నేనూ ఉన్నా..

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారంటూ ప్రచారం చేసుకొని రాజకీయ ప్రచారాన్ని సైతం ప్రారంభించారు. ఒకరైతే ఏకంగా నేను సీటుకు ఖర్చీఫ్ సైతం వేసుకొన్నానని చెప్పుకొస్తున్నారు. ఇదిలా ఉండగానే ఈ సీటుపై మరోవైపు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, అంజన్‌కుమార్‌యాదవ్ సైతం ఆశలు పెట్టుకున్నారు. ఇదిలా ఉండగానే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సైతం రేసులోకి రావడం, తాజాగా గురువారం ఆయన నేను రేసులో లేనంటూ స్పష్టతనిచ్చారు. కాగా తాజాగా ఇక్కడి నుంచి మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి సైతం బరిలోకి దిగేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీలోనూ ఇదే తరహా వ్యవహారం కొనసాగుతుంది. గతంలో ఇక్కడి నుంచి బరిలోకి దిగిన దీపక్‌రెడ్డితోపాటు గత ఎన్నికల సమయం నుంచి ఆశావాహులుగా ఉన్న జూటూరి కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, ఆర్ఎస్ఎస్ నుంచి సీనియర్ నాయకుడిగా ఉన్న లక్ష్మీనారాయణ తదితరులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. వీరే కాకుండా ఇక్కడి నుంచి దత్తాత్రేయ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సైతం నిలిచే ఆలోచనలు చేస్తున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఉపెన్నికల తేదీల ప్రకటనకు ముందే అన్ని రాజకీయ పార్టీల్లో ఆశావాహుల సంఖ్య చాంతడంత ఉండటంతో అధినాయకత్వాలకు అభ్యర్థి ఎంపిక వ్యవహారం తలపోటుగా మారింది.

## బిజెపిది దుష్ట రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 17న ఉత్సవాలు నిర్వహించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆనాడు జరిగిన వర్గ పోరాటాన్ని నేడు రెండు మతాల మధ్య ఉద్యమంగా బీజేపీ చిత్రీకరిస్తోందని విమర్శించారు. అజీజ్ పాషా మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన పోరాటాన్ని ఎవరు వక్రీకరించినా చరిత్ర ఎప్పుడూ చరిత్రగానే నిలిచిపోతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్., ఛాయాదేవి, సీపీఐ రాష్ట్ర నాయకులు బి.వెంకటేశం, పి.ప్రేమ్‌పావని, కమతం యాదగిరి, ఎం.అనిల్‌కుమార్, ప్రజానాట్య మండలి అధ్యక్షులు కే.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## తులసీ నగర్ బస్తీలో బోరుకు మరమ్మతులు

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** సనత్ నగర్ డివిజన్‌లోని తులసీ నగర్ బస్తీలో గత 15 రోజుల నుంచి బోరు పనిచేయడం లేదని,ఈ విషయాన్ని స్థానిక శాసన సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే ఆయన స్పందించి వాటర్ వర్క్స సిజిఎం ప్రభుకు చెప్పడంతో వారి సిబ్బంది గురువారం బోరు మరమ్మత్తులను చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే తలసానికి, సిజిఎం ప్రభుకు, సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డి, శ్రీనివాస్ రావ్, ఫతే నగర్ సెక్షన్ అఫీసర్ హింధుజాలకు కృతజ్ఞతలు

## 15నుంచి 17వరకు జాతీయ నాటకోత్సవాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** ఈనెల 15, 16, 17 తేదీలలో ప్రతిష్టాత్మక కోహినూర్ థియేటర్ కార్నివల్ – తెలంగాణ (జాతీయ నాటకోత్సవాలు) ఘనంగా నిర్వహించనున్నట్లు క్రియేటివ్ థియేటర్ వ్యవస్థాపకులు అజయ్ మంకెనపల్లి తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఈసందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈకార్యక్రమం రవీంద్రభారతి, ఒరైన్ కేఫ్ బంజారాహిల్స్ వేదికల పై ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కొనసాగనుందని ఈ నాటకోత్సవం భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, డైస్ ఆర్ట్ ఫిలిమ్స్ సహకారంతో జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 – సాయంత్రం 4 వరకు వర్క్ షాప్స్ డప్పు, కలరీ, ఒగ్గుడోలు, పేరిణి యాక్టింగ్, మైమ్, బాడీ మూమెంట్, రైటింగ్ కర్రసాము, లైటింగ్ డిజైనింగ్ స్టేజ్ ఆర్ట్ డిజైనింగ్, స్పెషల్ ఎఫెక్ట్స్ సాయంత్రం 4 – రాత్రి 10 వరకు నాటక ప్రదర్శనలు . కేరళ, కర్ణాటక, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, దక్కని ప్రాంతాలు,తెలంగాణ రాష్ట్రం నుండి అత్యుత్తమ నాటకాలు ఉంటాయని తెలిపారు. 7 నాటకాలు, 16 వర్క్ షాప్ లు, 5 తెలంగాణ జానపద గిరిజన నృత్యాల ప్రదర్శన, 4 టాక్ షోస్ ఉంటాయని తెలిపారు. జాతీయ స్థాయి మరియు రాష్ట్ర స్థాయి నాటకాలను ఒకే వేదికపై ప్రదర్శించడం ద్వారా, తెలంగాణ జానపద కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ మహోత్సవంలో సినీ, రాజకీయ ప్రముఖులు, యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూల్స్ కూడా భాగస్వామ్యం కానున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామ్ హోలగుండి, హర్ష, ప్రణయ్ వంగరి, పావని, శరత్, ఖాజా అఫ్రిది, కిరీటి, చిన్న, దేవిక, అన్విక, అనిల్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అజయ్ మంకెనపల్లి, రామ్ హోలగుండి, ఖాజా అఫ్రీది తదితరులు

## రవీంద్రభారతిలో ఎస్పీబాలు కాంస్యవిగ్రహం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ఇటీవ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా రవీంద్రభారతి ప్రాగణంలోని విశ్వవిఖ్యాత గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద, మరో విశ్వవిఖ్యాత గానగంధర్వుడు పద్మవిభూషణ్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ప్రతిష్ట చేయాలని నిర్ణయించడం విదితమే. ఇందుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడికి కూడా లేఖ పంపించడం జరిగింది. ఈరోజు గురువారం మ్యూజిక్ గ్రూప్, హైదరాబాద్ ప్రముఖ సినీనటుడు శుభలేఖ సుధాకర్, ఒరుగంటి ధర్మతేజ, రవీంద్రభారతి ప్రోగ్రాం డైరెక్టర్, సిబ్బందితో కలిసి ప్రాంగణంలోని ఘంటసాల విగ్రహానికి ఎగమప్రక్కన ఉన్న ఖాళీస్థలంలో అంతే విస్తీర్ణంలో శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ప్రతిష్టించడానికి స్థలాన్ని నిర్ధారించినట్లు పేర్కొన్నారు.

## ఐటి కారిడార్‌లో అర్థరాత్రి రోడ్డు ప్రమాదం - యువకుడు మృతి

**గచ్చిబౌలి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో అర్థరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ మండలం అలియాబాద్‌కు చెందిన గొర్లి ఉదయ్ రెడ్డి(22) నగరంలోని ఓ ప్రైవేటు సంస్థలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ ఐటి కారిడార్ పరిధిలోని గౌలిదొడ్డిలో గల ప్రైవేటు హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. బుధవారం అర్థరాత్రి 12 గంటల ప్రాంతంలో అలియాబాద్‌కు చెందిన తన స్నేహితుడు పంతాడి సత్యసాగర్(25)తో కలిసి ద్విచక్రవాహనం మీద గచ్చిబౌలి నుంచి గౌలిదొడ్డి వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో ఐటి కారిడార్ విప్రో చౌరస్తా వద్ద వీరు ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉదయ్ రెడ్డి తలకు తీవ్ర గాయాలు కాఆ సత్యసాగర్‌కు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఇద్దరు యువకులను గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఉదయ్ రెడ్డి మృతిచెందాడు. ఉదయ్ రెడ్డి మృతదేహాన్ని గచ్చిబౌలి పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



మంత్రి సురేఖను కలిసిన నూతన పాలక మండలి ప్రతినిధులు

## మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి సమిష్టి కృషి

**చార్మినార్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను గురువారం పాతబస్తీ కామటిపురలోని శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం నూతన మండలి చైర్మన్ మాచర్ల నరేందర్, సభ్యులు సింగం దేవేందర్ యాదవ్, దేవేందర్, కృష్ణ, బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం నూతన పాలక మండలి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం అభివృద్ధి చెందే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముచ్చెర్ల అంజేయులు యాదవ్, రామ్మోహన చారి, శంకర్ గౌడ్,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని విలీనం చేయకపోతే బస్ భవన్ ముట్టడి

**సైఫాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా తక్షణమే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను విస్మరిస్తున్నదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని కార్మికులు ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తూ ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతులు తెస్తున్నారని ఆయన చెప్పారు. కాని ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టిజిఎస్ ఆర్టీసీ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు కార్మికులు రెండు కోట్లమంది మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారని, సింగరేణి తరహాలోనే ఆర్టీసీ ఉద్యోగులకు లాభాల్లో వాటాను కేటాయించాలని కోరారు.ఆర్టీసీ బిసి ఉద్యోగుల సంఘాన్ని ప్రభుత్వం తక్షణమే గుర్తించాలని, అలాగే బిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కారించకపోతే బస్ భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. త్వరలో బిసి ఉద్యోగులు మహాసభను నిర్వహిస్తున్నామని వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
నిట్ నం.30. పనిపేరు : GHMC రాజేంద్రనగర్ సర్కిల్-11లో మిలాద్ ఉన్ నబీ యొక్క ఉత్సవం సందర్భంగా స్టేజీలు మరియు కనీస సదుపాయాల ఏర్పాటు 01నం. పని కొరకు. అంచనా మొత్తం/ECV రూ.2.40 లక్షలు. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది, సమయం. తేది: 11.09.2025 మ.3.00గం. వర. బిడ్ స్వీకరణకు చివరి తేది, సమయం : తేది: 15.09.2025 మ.3.01గం. వర. EE/SE పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ డివిజన్ నం.11. GHMC సెల్ నం: 9989930608. ఇ-మెయిల్ id-eec11.ghmc2@gmail.com
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-XI, (RJNR) GHMC.
DIPR.NO. 7909-PP/CL/ADVT/1/2025-26 తేది: 11.09.2025

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA
O.S.NO. 577 OF 2025
Between:
1. Sudhakar Rao Deval s/o Late Anantha Chary Deval, And others ...Plaintiffs
AND
1. The Tahsildar, Khapra Revenue Mandal, Medchal-Malkajgiri District,
2. All Concerned ...Defendants
NOTICE
Please take notice that the petitioners/ Plaintiffs herein filed the above case suit for declaration of legal heirs of deceased Pramila Deval w/o Late Anantha Chary Deval plaintiffs are against the defendants if anybody having any objections claims, title and interest etc, are hereby directed to attend before the Hon'ble court on 23-09-2025, at 10.30 A.M. by person or through an advocate filing which the matter will be decided on merits.
SCHEDULE OF PROPERTY
All that piece and parcel of Open Plot No.268, admeasuring 300 Sq.yards in Sy.Nos.995, 996, 997, 998, 999, 1000, 1005 situated at Jawaharnagar, Khapra Mandal, S.R.O. Shameerpet, Medchal-Malkajgiri District, and bounded by:
NORTH : Plot No.242
SOUTH : 100" feets Road
EAST : Plot No.269
WEST : Plot No.267
//BY THE ORDER OF THE HON'BLE COURT/
V. SUDHAKAR BABU
ETALA VENKATESHWARLU
Advocates,
Flat No.301, H.No.3-11-276, Bhargavi Residency, Sri Shankar Colony, L.B.Nagar, Hyderabad
Counsel for the Plaintiffs
Phone No.9494232789

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా యావన్మంది సాధారణ ప్రజానీకానికి తెలియజేయనది ఏమనగా మా క్లయింట్ శ్రీ కొమ్మరబోయిన రామ్‌పాల్ యాదవ్, S/o లేట్ K. చంద్రపాల్ వారు, హైదరాబాద్, యాకుత్‌పుర, ఉప్పర్‌గూడ వద్ద ఉన్న 245 చ.గజాలు లేదా 4410 చ.అడుగుల కొలత, ఇ.నం.17-2-199 కలిగిన ప్రాంగణానికి సంబంధించిన డాక్యుమెంట్ నెం. 1626/1967 కలిగి ఉన్న 07.06.1967 తేదీ ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్, మరియు సరిహద్దులు: ఉత్తరంపై: గోడ రామన్న స్వామి యొక్క ఇల్లు, దక్షిణం: జంగ్లీ అర్వియ్య యొక్క ఇల్లు, తూర్పు: వడ్రంగి వృత్తిదారుని భూమి, పడమర: రోడ్ కలిగి ఉన్న దానిని చంచల్‌గూడ నుండి మలక్‌పేటకు ప్రయాణం చేస్తుండగా పోగొట్టుకున్నారు.
ఎవరికైనా వ్యక్తి లేదా వ్యక్తులకు సదరు ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ 07.06.1967 తేదీ కలిగిన డాక్యుమెంట్ నెం.1626/1967 దొరికినట్లయితే దానిని చట్టబద్ధమైన పౌరునిగా దిగువ సంతకందారునికి స్వాధీనపరచవచ్చును. తదుపరి, పైన పేర్కొనబడిన సదరు ఒరిజినల్ డాక్యుమెంట్‌ను దురుపయోగం చేయడం లేదా దుర్వినియోగం చేయడం లేదా అధీకృతుడు కాని వ్యక్తిచే ఇతరత్రా ఉపయోగించడం చేయకూడదు. ఎవరైనా అధీకృతుడు కాని వ్యక్తి దానిని దుర్వినియోగం చేస్తే, అది మా క్లయింట్‌ను బైండ్ చేయదని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము.
అందుకే ఈ బహిరంగ ప్రకటన.
సం/- O. నవీన్ కుమార్
G. మధుసూదన్ రెడ్డి
న్యాయవాదులు
ఇ.నం.2-2-24/A/24, D.D. కాలనీ, హైదరాబాద్-500013

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి బస్తీ బాటలు ఎంతో దోహదం

**-టిజి ఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముష్రాఫ్ ఫారుకి**



బస్తీ బాటలో భాగంగా కాప్రా గాంధీనగర్‌లో పర్యటిస్తున్న టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుకీ, సిఈ,ఎస్ఈ,డిఈ బృందం

**కుషాయిగూడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** బస్తీ బాట కార్యక్రమం ద్వారా విద్యుత్ సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతోపాటు ప్రమాదాల నివారణకు మార్గం సుగమమవుతుందని తెలంగాణ రాష్ట్ర సదరన్ పవర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టి జి ఎస్ పి డి సి ఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ అధికారి ముషారఫ్ ఫారుకి పేర్కొన్నారు. టీజీఎస్పీడీసీఎల్ రూపొందించిన బస్తి బాట కార్యక్రమంలో భాగంగా సైనిక్పురి డివిజన్ పరిధిలోని రాధిక కాప్రా గాంధీ నగర్ బస్తీలో ఆయన పర్యటించారు. సందర్భంగా కాలనీలో నెలకొన్న ప్రమాదాల అంచున ఉన్న విద్యుత్తు తీగలు స్తంభాలు విషయమై తక్షణ చర్యలకు ఆదేశించారు. గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద గల విద్యుత్తు లైన్లను వెంటనే ఏర్పాటు చేయాలని, ఇండ్లకు దగ్గరగా ఆనుకొని ఉన్న వైర్లను వెంటనే తొలగించాలని, వదలుగా వైర్లను గుర్తించి మధ్యలో అదనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రమాదాలకు కారణమైన విషయాలను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్త లైన్లను స్తంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ప్రమాదాలు జరగకుండా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ నరసింహులు, చీఫ్ ఇంజనీర్ కామేష్, సూపరింటెండెంట్ ఇంజనీర్ హబ్సిగూడ ప్రతిమ షోమ్, సైనిక్పురి డివిజనల్ ఇంజనీర్ అన్వర్ పాషా, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రామ్మూర్తి,ఏఈలు సత్యనారాయణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి: అబ్రార్



రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న అబ్రార్ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
ప్రజలకు మౌలిక సదుపాయాలని కల్పించడానికి కృషి చేస్తున్నామని అజంపుర డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు అబ్రార్ పేర్కొన్నారు. అజంపుర క్లాక్ టవర్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. డివిజన్ లో ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ పోరాటంతో కౌకూర్ ఫార్చ్యూన్ అవెన్యూ వాసులకు న్యాయం



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకుడు తుడిమెళ్ళ మల్లికార్జున్ కౌకూర్ ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీలో వర్షాకాలంలో తలెత్తుతున్న వర్షపు నీటి సమస్యను వెలుగులోకి తీసుకొచ్చాడు. ఆర్మీ ఫైరింగ్ రేంజ్ వైపు నుండి భారీగా చేరే వర్షపు నీరు కాలనీ గోడ వద్ద నిలిచిపోవడంతో ఇళ్లలోకి, సంపుల్లోకి చేరి వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశాన్ని మల్లికార్జున్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించిన హనుమంత్ రావు మున్సిపల్ అధికారులతో చర్చలు జరిపాడు. తదనంతరం 133వ డివిజన్ మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్ రఘు కాలనీని పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారంగా 900 వ్యాసం కలిగిన పైప్‌లైన్ వేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో 133వ డివిజన్ కార్పొరేటర్ జితేందర్ నాథ్ సహకారం అందించాడు. కాలనీ వాసులైన సయ్యద్ అస్లాం, ఖాదర్ హుస్సేన్, గౌతమ్ రాయ్, రాజ్ కిరణ్, అబ్దుల్ సలాం, మన్మధన్ నాయర్, సీతారాం, భాస్కర్, రామారావు, ప్రమోద్ కుమార్, శేషాద్రి కుమార్, నారాయణరెడ్డి, సోమోజి, శశిధర్, నరేంద్ర కుమార్, శ్రీనివాసరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభం




**బోడుప్పల్ , సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**
100 రోజుల ప్రణాళిక అమలులో భాగముగా బోడుప్పల్ నగర పాలక సంస్థలో పిల్లలు ఆటలు ఆడుకోవడానికి పలు పార్క్ లను చిల్డ్రన్స్ పార్కులుగా అభివృద్ధి చేయడం జరిగినది. ఇట్టి అభివృద్ధి చేసిన పార్కులను మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , ప్రత్యేక అధికారి ఎస్. పంకజ,కమీషనర్ ఎ. శైలజా తో కలసి హేమ నగర్, రాజశేఖర్ కాలనీ,మణికంఠ కాలనీలలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమములో మేడ్చల్ బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సీసా వెంకటేష్ గౌడ్, బొమ్మకు బాలయ్య , భూక్య సుమన్ నాయక్ ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న ,అసిస్టెంట్ ఇంజనీర్ రాకేష్ ,మేనేజర్ ప్రవీణ్ కుమార్ , సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కాలనీవాసులు పాల్గొన్నారు .

## మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు యత్నాలకు వ్యతిరేకంగా ఆందోళన



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త**
ప్రభుత్వం సమీకృత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణాన్ని నిర్ణయించుకోవడంతో, మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోడుప్పల్–ఉప్పల్‌లోకి తరలించే యత్నం పెద్ద వివాదానికి దారితీసింది. ఇప్పటికే ఎనిమిదేళ్లుగా ప్రభుత్వ భూమిలో సొంత భవనంలో సాఫీగా కొనసాగుతున్న ఈ కార్యాలయాన్ని మార్చడాన్ని దస్తావేజు లేఖరులు, న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. లాయర్లు, రైటర్ల నిరసఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మల్కాజిగిరి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపుతో నేడు శుక్రవారం రైటర్లు, న్యాయవాదులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి నిరసన వ్యక్తం చేయనున్నారు. ఈ విషయాన్ని సంఘ అధ్యక్షులు వి.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు ప్రకటించారు. ప్రజలకు ఇబ్బందేంటి? మల్కాజిగిరి పరిధిలో వందలాది కాలనీలు, పెద్ద సంఖ్యలో మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలు నివసిస్తున్నాయి. ఇంతవరకు మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో ఉండటంతో ప్రజలు సులభంగా లావాదేవీలు జరుపుకొంటున్నారు. ఇప్పుడు కార్యాలయాన్ని బోడుప్పల్–ఉప్పల్‌కు తరలిస్తే, రవాణా సమస్యలు, అదనపు ఖర్చులు, సమయ వృథా తప్పనిసరి అవుతాయని స్థానికులు భావిస్తున్నారు. ప్రభుత్వ దృక్పథం – ప్రజా అభిప్రాయం ప్రభుత్వం సమీకృత కార్యాలయాల నిర్మాణం ద్వారా మౌలిక వసతులు మెరుగుపరిచి, ఆధునిక సదుపాయాలను కల్పించాలని భావిస్తోంది. అయితే మల్కాజిగిరి వరాలు మాత్రం ఇప్పటికే భవనం ఉన్నప్పుడు, సాఫీగా పనిచేస్తున్నప్పుడు, ప్రత్యేకంగా తరలింపు అవసరం ఏంటి?" అని ప్రశ్నిస్తున్నాయి. ఇది కేవలం ఒక కార్యాలయాన్ని తరలించడం అనే చిన్న నిర్ణయం కాదు; ఇది ప్రజా సౌకర్యం మరియు. పరిపాలనా సౌలభ్యం అనే విభిన్న కోణాల మధ్య ఉన్న గొడవ అని చెప్పవచ్చు. ప్రభుత్వానికి సమీకృత నిర్మాణం పరిపాలనా పరంగా సరైనదిగా అనిపించినా, స్థానికులకు అది ఇబ్బందికరమే. మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం కొనసాగాలా? లేక సమీకృత కేంద్రంలో కలపాలా? అన్నది రాబోయే రోజుల్లో ప్రజా ప్రతిస్పందన, ప్రభుత్వ వైఖరి పై ఆధారపడి తేలనుంది.

## మహిళల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే బలాల

**మలక్ పేట ,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
మహిళల సంక్షేమాన్ని కృషి చేస్తున్నామని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేట్ లోని కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు సైఫుద్దీన్ షఫీ తో కలిసి ఎమ్మెల్యే బలాల సాలార్ పక్వాన్ గ్యాస్ సిలిండర్లు, స్టవ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల మహిళల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు వేలాదిమందికి గ్యాస్ సిలిండర్లు, స్టవులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, భవిష్యత్తులో అధిక సంఖ్యలో పలువురు మహిళలకు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్ ఓ సి లను అందజేసిన ఎమ్మెల్యే బలాల మలక్ పేట నియోజకవర్గానికి చెందిన ఇద్దరు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూండగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాలను ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులు



మహిళలకు గ్యాస్ సిలిండర్లు స్టవ్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బలాలు చిత్రంలో సైఫుద్దీన్ షఫీ, అన్వర్ తదితరులు

నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని, వారికి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ. లక్ష రూపాయలను చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించి వాటికి సంబంధించిన అనుమతి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. పేద ప్రజలు ఉత్తమమైన వైద్య సేవలు పొందడానికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డిజిటల్ సర్వేతో తేటతెల్లం కానున్న అన్నపూర్ణ సొసైటీ వివాదం

**మల్కాజిగిరి సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
మల్కాజ్గిరి, గౌతమ్ నగర్ డివిజన్ (141) అన్నపూర్ణ సొసైటీ భూవివాదాలపై నిజానిజాలు వెలుగులోకి తేవాలని మల్కాజ్గిరి 141వ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ –లేఅవుట్ ప్రకారం 8 ఎకరాలు మాత్రమే ఉండాల్సిన సొసైటీ 10 ఎకరాలుగా ఎలా మారిందన్న దానిపై సభ్యులు సమాధానం చెప్పాల్సి ఉందని ప్రశ్నించారు. కొంతమంది కావాలని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, ప్లాట్లను రోడ్లుగా చూపిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తూ, కొన్ని వర్గాలు రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. నిజాయితీ ఉంటే ఆరోపణలు చేస్తున్న వారు అధికారులతో కలిసి సొసైటీని ప్రత్యక్షంగా పరిశీలించి, వాస్తవాలను మీడియా మరియు ప్రజల ముందుంచాలని సవాలు విసిరారు. అక్రమంగా ఆక్రమించి అమ్ముకున్న ప్లాట్లకు కొంతమంది నాయకుల మద్దతు ఉండడం విచారకరమని అన్నారు. అన్నపూర్ణ సొసైటీపై ఎలాంటి సందేహాలు లేకుండా నిజం వెలుగులోకి రావాలంటే కలెక్టర్,



ఎమ్మెల్యే సహా సంబంధిత అధికారులు డిజిటల్ సర్వే చేయించాలనీ, సొసైటీని అపఖ్యాతిపాలు చేస్తున్న వారి అసలు రూపం బయటపెట్టాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు. వెస్లీ సొసైటీ ప్రిన్సిపల్ ప్రజల కుమారి గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ప్రస్తుతం అది న్యాయస్థానంలో కొనసాగుతుందని అలాంటప్పుడు రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఒకవేళ రోడ్డె వేయదల్చుకుంటే వజ్రకుమారిని కూర్చోబెట్టి నష్టపరిహారం చెల్లించి రోడ్డు వేసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్. నాయకులు, విజయ వినాయక ఆలయ మాజీ చైర్మన్ నర్సింగ్ రావు, రామాంజనేయ నగర్ కాలనీ అధ్యక్షులు బొడిద రాజేష్, రెబ్బ వాసు, దేవి తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో ఫార్మసీ రంగానికి ప్రభుత్వం పెద్దపీట : రాజమౌళి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసీ రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని యూరో మెడికల్ కేర్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ ఎండి జె.రాజమౌళి వెల్లడించారు. హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న మీర్‌పేట్ మేడిబౌలిలోని తీగల కృష్ణారెడ్డి ఫార్మసీ కళాశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్ నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో కాలేజీ క్యాంపస్‌లోని ఆడిటోరియంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కాలేజీ చైర్మన్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్‌రెడ్డి తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ కరోనా కల్లోల సమయంలో నివారణ ఔషధాల విషయంలో ఫార్మసీ రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. హైదరాబాద్ శివారు ప్రాంతాలతో పాటు రాష్ట్రంలో ఫార్మసీ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఫార్మా రంగంలో పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలను ఆహ్వానిస్తున్నదనీ అదే విధంగా వసతుల కల్పనకు కృషి చేస్తున్నదని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ఫార్మసీ రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నందున ఫార్మా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**సొంతూరులో కాలేజీల ద్వారా విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నా: తీగల కృష్ణారెడ్డి**



టికెఆర్ కాలేజీలో బి ఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న రాజమౌళి: చిత్రంలో తీగల కృష్ణారెడ్డి, డాక్టర్ తీగల అనితారెడ్డి తదితరులు

తన స్వగ్రామం మీర్‌పేట్‌లో ఇంజనీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్ తదితర కాలేజీలను ఏర్పాటు చేసి విద్యారంగ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని తెలిపారు. గడచిని రెండున్నర దశాబ్ధాల కాలంలో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఇప్పటికే తమ కాలేజీలో చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడడంతో పాటు విదేశాల్లో సైతం రాణిస్తున్నారనీ ఇది తమకు సంతృప్తిని కలగజేస్తున్నదని తీగల తెలిపారు. అనంతరం ఫార్మసీ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ముఖ్య అతిథిగా రాజమౌళి చేతుల మీదుగా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కూచన, డాక్టర్ వెంకట మురళీమోహన్, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్‌కు ఆర్టీసి బస్సు సేవలు కల్పించాలి : బిజెపి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సుల్తాన్‌పూర్‌కు చెందిన గ్రామస్తులకు గడచిన ఆరు సంవత్సరాలుగా ఆర్టీసి బస్సు సేవలు లేకపోవడం దారుణమని కార్పొరేషన్ బిజెపి నాయకులు అన్నారు. గ్రామానికి బస్సు సర్వీసులు నడపకపోవడానికి తోడు గ్రామ సమీపంలోని ఆర్‌సిఐ రోడ్డులో సైతం రిక్వెస్ట్ బస్టాప్‌ను ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సుల్తాన్‌పూర్ గ్రామ ప్రజలకు ఒక్క ఆర్టీసి బస్సు సర్వీసు కూడా లేకపోవడంపై స్పందించిన వారు స్థానిక గ్రామస్తులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆర్టీసి బస్సు సమస్యలు వివరించారు. తమ పక్కనున్న గ్రామం మల్లాపూర్ మీదుగా ఆర్‌సిఐ రోడ్డు గుండా సుల్తాన్‌పూర్ సమీపం నుండి పహాడీషరీఫ్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, తుక్కుగూడ, మహేశ్వరం గేట్, కందుకూరు, కడ్తాల్, ఆమనగల్, కల్వకుర్తిలకు బస్సులు వెళ్తున్నా ఇక్కడ మాత్రం ఆపడం లేదని తెలిపారు. ఎక్కడికి వెళ్ళాలన్నా సుదూరంలో ఉన్న బస్టాప్‌లకు వెళ్ళాల్సి వస్తుందని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పందించిన బిజెపి నేతలు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ దృష్టికి తేగా ఆయన మిథాని ఆర్టీసి డిపో అధికారులతో మాట్లాడారు.

**డిఎంకు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నేతలు**

ఈ నేపథ్యంలో గురువారం బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామ



మిథాని డిపోలో సుల్తాన్‌పూర్ గ్రామస్తులతో కలిసి వినతి పత్రం ఇస్తున్న బిజెపి నేతలు రామృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నవారు శ్రీనివాస్‌రెడ్డి బాలాపూర్ బండ్లగూడ ఖాల్సా సొసైటీ డైరెక్టర్ ఎన్ను శ్రీనివాస్‌రెడ్డి,కొంతం సంపత్‌రెడ్డి, రావుల మల్లేష్ తదితరులు సుల్తాన్‌పూర్ గ్రామస్తులతో కలిసి మిథాని డిపోలో ఒక వినతి పత్రం సమర్పించారు. సుల్తాన్‌పూర్ గ్రామానికి బస్సు సర్వీసులను నడపాలనీ గ్రామానికి ఆనుకొని ఉన్న ఆర్‌సిఐ రోడ్డులో రిక్వెస్ట్ స్టాప్‌ను ఏర్పాటు చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాదిరెడ్డి, రామాచారి, కళ్లెం మురళీధర్‌రెడ్డి, రవి, మల్లేష్, జి. నర్సింహులతో పాటు కిరణ్‌రాజ్, జోగయ్య, దేవమ్మ, జయమ్మ, ఈరమ్మ, కృష్ణవేణి, యాదమ్మ, మంగమ్మ, నిర్మల, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు నిరంతరం కృషి



**వనస్థలిపురం సెప్టెంబర్11,ప్రభాతవార్త :**
హరిహర పురం కాప్రాయి చెరువు పరివాహక ప్రాంతాల్లో విపరీతమైన దోమలు పెరిగిపోవడంతో ఇబ్బందికరంగా ఉందని విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని కాలనీ వాసులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ దోమల నివారణకు చెరువులో దోమల నివారణ మందు డ్రోన్ సహాయంతో పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో దోమలు పెడతా ఎక్కువగా ఉందని వర్షాకాలంలో దోమలు విపరీతంగా వృద్ధి చెందడంలో పాటు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు మరియు డ్రోన్ సహాయంతో హరిహరపురం కాప్రాయి చెరువులో దోమల నివారణ మందు పిచికారి చేయించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలను నివారించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఎఈ రవీందర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్,కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ఆలయ ట్రస్ట్ ఈ నారాయణరెడ్డి, ట్రెజరర్ రవీందర్ కుమార్, కాలనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పృథ్వి, కార్యవర్గ సభ్యులు సుధాకర్, కాలనీ సభ్యులు సత్యనారాయణ, రాములు, లక్ష్మణ్ రెడ్డి, రంగనాథ్ మరియు శానిటేషన్ ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్ జవాన్ యాదయ్య ఎస్ఎఫ్ఏ పెంటమాలజీ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి ,ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలను వెంటనే బి బ్లాక్స్‌లోకి మార్చాలి

**-కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి**



డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ గాంధీనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను వెంటనే బి బ్లాక్స్‌లోని ప్రభుత్వ క్వార్టర్స్ 55, 56లోనికి మార్చాలని కోరుతూ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి గురువారం డిఇఒ సుకన్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాల ఉన్న చోట సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### సుబ్రమణ్యనగర్‌లో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ పర్యటన



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న శ్రీనివాస్ గౌడ్, జయప్రకాష్ జైన్

**సైదాబాద్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సుబ్రమణ్యనగర్‌లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను యాకుత్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, జయప్రకాష్ జైన్ పప్పు సేట్‌లు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరావు, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణపురి నుంచి హెచ్ఎంటి కాలనీకి లింక్ రోడ్డు : బన్నాల గీత



హైకోర్టు కాలనీ రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లోని హైకోర్టు కాలనీ నుంచి హెచ్ఎంటి కాలనీ వరకు లింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువు కట్ట రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ రూ. 17లక్షల వ్యయంతో నూతన రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కల్యాణపురి నుంచి హెచ్ఎంటి నగర్‌కు వెళ్లే వాహనదారులు, పాదచారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వర్షానికి మట్టి రోడ్డు పూర్తిగా పాడై పోయిందని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ రోడ్డు పనులు చేపడితే కల్యాణపురి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ సుదీర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బాలకృష్ణ గౌడ్, ఎండి గౌస్, ఎండి షఫీ, శ్యామ్ బంటి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో అనుమతి లేని కట్టడాలు సీజ్



ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాన్ని సీజ్ చేస్తున్న టిపిఒ కృష్ణమూర్తి, టిపిఎస్ తుల్జాసింగ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో అనుమతి లేకుండా నిర్మించిన పలు కట్టడాలను గురువారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. ఉప్పల్ భగాయత్ పరిధిలో అనుమతి లేకుండా నిర్మించిన ఒక హోటల్‌తో పాటు, ఒక బండల దుకాణం, రామంతాపూర్‌లో ఒక అపార్ట్మెంట్ అంతస్థును అధికారులు సీజ్ చేశారు. టౌన్ ప్లానింగ్ ఎసిపి కృష్ణమూర్తి, టిపిఎస్ తుల్జాసింగ్ ఇతర సిబ్బంది ఉదయం పలువురు పోలీసుల సహకారంతో పలు కట్టడాల వద్దకు వెళ్లి వాటిని పరిశీలించి సీజ్ చేస్తున్నట్లు బోర్డులు అంటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదటి విడతలో ఫిర్యాదులు వచ్చిన వాటిని సీజ్ చేశామని, దశలవారిగా అన్ని అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ బ్యాంక్ కాలనీ కమిటి కార్యవర్గం ఎన్నిక

**ఉప్పల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**
ఉప్పల్ బ్యాంక్ కాలనీ కమిటి కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్యాంక్ కాలనీ అధ్యక్షునిగా మహ్మద్ గపూర్, ఉపాధ్యక్షునిగా జె.రమేష్‌గౌడ్, కార్యదర్శిగా టి.సందీప్ భూషణ్, కోశాధికారిగా చంద్రశేఖర్ మోరే, కమిటి సభ్యులుగా వి.వెంకటేశ్వర్లు, ఎస్. వినోద్‌కుమార్, టి.మనోజ్ కుమార్, కె.విజయ్‌కుమార్, రాజమణి తదితరులు ఎన్నికైనట్లు కమిటి కార్యదర్శి టి.సందీప్ భూషణ్ తెలిపారు. బ్యాంక్ కాలనీలో పెం డింగ్‌లో ఉన్న సమస్యలపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, కమ్యూ నిటిహాల్‌ను అధికారులు కబ్జాలో పెట్టుకున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా ప్రధాన రహదారి డ్రైనేజీ కోసం గుంతలు తవ్వి వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా తయారైందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతా మన్నారు.

## సేవ చేసేవారే నాయకులు : కేఎల్ఆర్



సమావేశంలో మాట్లాడుతున్న కేఎల్ఆర్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారికి సేవ చేసేవారే నిజమైన నాయకులని మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ మార్గదర్శి కాలనీ కమ్యూనిటీహాల్, టెలిఫోన్‌కాలనీ పార్కులో వాకర్స్, సీనియర్ సిటిజన్స్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి తమ స్వంత నిధులతో కట్టించిన మరుగుదిడ్లను టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డితో కలిసి కెఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సమస్యలు సత్వరమే పరిష్కరించేవాడు నాయకుడు అవుతాడన్నారు. రాబోయే రోజులలో మరింత విస్తృతస్థాయిలో సేవ చేయడానికి ఉపేందర్‌రెడ్డికి అవకాశం ఇయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, బండి మధు, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, కుంచారపు సురేంద్ర కుమార్, కాలనీ ప్రతినిధులు ఎలిమినేటి సంజీవరెడ్డి, టి.రమణయ్య, జి.వెంకట్‌రెడ్డి, యస్.రాములుగౌడ్, మధుసూదన్, యన్. శివలింగంగౌడ్, రామ్మూర్తి, వరాల పుష్పలత, శ్రీనివాస్‌యాదవ్, బి. మధుసూదన్, వాసు, యన్.సాంబశివ రావు, పున్న కృష్ణయ్య, ఏ.బాలరాజ్, మోహన్‌రెడ్డి, మొగిళ్ళగొని వెంకటేష్‌యాదవ్, పాము యాదగిరి, సుధాకర్‌రెడ్డి, నవనీత్, కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, యాదవరెడ్డి, సురేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, శ్యామ్‌సుందర్ గౌడ్, శ్రీశైలం, శ్రీధర్, పగడాల ఎల్లన్న, రాజు, బొడ్డుపల్లి నాగేష్, రఘు, టైగర్ శివ, జెల్ల జగన్నాథం, రేణుక, కవిత, సంతోష, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించండి



జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నూతన సీసీ, బిటి రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్‌కు వినతి పొదలని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రోడ్లు దెబ్బతిని పరిస్థితి దారుణంగా ఉన్నాయన్నారు. దీంతో ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, చిన్నపిల్లలు, వాహనదారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలనీల రోడ్ల దుస్థితిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి పాల్గొన్నారు.

## వినాయహిల్స్‌లో పెండింగ్ పనులకు శ్రీకారం



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న కాలనీవాసులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ వినాయక హిల్స్ ఫేస్–1 కాలనీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. గత బడంగ్‌పేట్ మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ఉన్న సమయంలో అప్పటి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మంజూరు చేసిన రోడ్డు పనులకు గురువారం కాలనీవాసులు శ్రీకారం చుట్టారు. మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘువేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసులు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్ఆర్, మాజీ మేయర్ పారిజాత, కమీషనర్ సరస్వతిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, నాగేందర్, రమేష్, మురళి, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.